క్లుప్తంగా

ఆర్థిక సాయం


ఆర్థిక సాయం అందిస్తున్న ఏఎస్పీ, ట్రస్ట్ సభ్యులు

భద్రాచలంటౌన్: భద్రాచలం పట్టణం ఆదర్శనగర్ కాలనీకి చెందిన పేద విద్యార్థిని గుండిపూడి చార్మిల చదువుకు మదర్ థెరిస్సా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం ఆర్థిక సాయం అందజేశారు. పట్టణంలోని లిటిల్ ఫ్లవర్స్ జూనియర్ కళాశాలలో బైపీసీ ద్వితీయ సంవత్సరం చదువుతున్న చార్మిలకి రూ.25 వేలు ఏఎస్పీ విక్రాంత్‌కుమార్‌సింగ్ చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో వేణురాజ్, సూర్య తేజ, అబ్దుల్ ఓఫర్, వసుధ ఫౌండేషన్ నిర్వాహకులు రాజు, బాలరాజు, సాయికుమార్, బాబాజీ, కోమటిరెడ్డి చైతన్య, నాగరాజు, బూరం నవీన్, ఎడ్విన్, కిశోర్ పాల్గొన్నారు.

చేపల చెరువుకు టెండర్లు


వేలంపాట నిర్వహిస్తున్న అధికారులు

పినపాక: మండలంలోని టి.కొత్తగూడెం గ్రామ పంచాయతీలోని చేపల చెరువుకు సోమవారం జిల్లా మత్స్య శాఖ అధికారుల ఆధ్వర్యంలో టెండర్లు నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ అధికారి ఇంతియాజ్, ఎంపీఓ వెంకటేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ప్రభుత్వం తరఫున 100% రాయితీతో పంచాయతీల్లోని చెరువుల్లో చేప పిల్లలను వదులుతున్నామని, జిల్లాలో ఐదు కోట్ల చేప పిల్లలను వదలటమే లక్ష్యంగా పెట్టుకున్నామని వారు తెలిపారు. అనంతరం వేలంలో పాడుకున్న వారికి చేపల చెరువుకు సంబంధించిన పత్రాలను అందజేశారు.

వచ్చేనెల 7న సదస్సు..

మణుగూరుటౌన్: వచ్చే నెల 7వ తేదీన హైదరాబాద్‌లో జరిగే సింగరేణి కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ కార్మికుల సదస్సును జయప్రదం చేయాలని ఐఎఫ్‌టీయూ నాయకులు నాజర్‌పాషా అన్నారు. సోమవారం బంగ్లాస్ ఏరియా, ఓసీ–2 పారిశుద్ధ్యం, పీవీకాలనీ మరుగునీటి శుద్ధి నీటి కర్మాగారం, పార్క్ కాంట్రాక్ట్ కార్మికులతో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మిడిదొడ్ల నాగేశ్వరరావు, అంగోత్ మంగీలాల్, పెనుగొండ నాగార్జున, రవి, శేషగిరి, నాగమణి, రమాదేవి, లక్ష్మి, కొమురమ్మ, కమల, రుక్మిణి, నీలావతి, మమత, పద్మ, రాములమ్మ, సమ్మక్క, నరసమ్మ, రాజేశ్వరి పాల్గొన్నారు.

రేషన్ డీలర్ల సమస్యలు పరిష్కరించాలి


వినతిపత్రం ఇస్తున్న రేషన్‌డీలర్లు

బూర్గంపాడు: ఐదు నెలలుగా రావాల్సిన కమీషన్ చెల్లించకపోవటంతో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నామని మండల రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షులు బానోత్ రెడ్యానాయక్, కార్యదర్శి బానోత్ బాలాజీ ఆవేదన వ్యక్తం చేశారు. మండల రేషన్ డీలర్ల సంఘం ఆధ్వర్యంలో సోమవారం డిప్యూటీ తహసీల్దార్ సమ్మయ్యకు వినతిపత్రం అందజేశారు. వెంకటేశ్వర్లు, రమేశ్, శ్రీను, కృష్ణాచారి పాల్గొన్నారు.

ఆక్రమణలు తొలగించాలి

దమ్మపేట: ప్రధాన రహదారులపై రాకపోకలకు అడ్డుగా ఉన్న దురాక్రమణలను తొలగించేలా చర్యలు తీసుకోవాలని అశ్వారావుపేట సీఐ నాగరాజురెడ్డికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. సోమవారం మండలంలోని గండుగులపల్లి నివాసంలో మంత్రి తుమ్మల, పోలీసులతో మాట్లాడారు. అశ్వారావుపేట, దమ్మపేట మండల కేంద్రాల్లోని ప్రధాన రహదారులకు అనుసంధానంగా ఉన్న డ్రెయినేజీలపై ఎలాంటి దురాక్రమణలు లేకుండా చూడాలన్నారు.

సమస్యలపై సీపీఎం సర్వే

దుమ్ముగూడెం: మండలంలోని ములకనాపల్లి గ్రామంలో సీపీఎం ఆధ్వర్యంలో సమస్యలపై సోమవారం సర్వే చేపట్టారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు యలమంచి వంశీకృష్ణ, సోయం వీర్రాజు, పాయం హరిబాబు, ప్రవీణ్, బాబూరావు, లక్ష్మయ్య, దుర్గారావు, వీరస్వామి, కన్నయ్య, ముత్తయ్య పాల్గొన్నారు.

లైటింగ్‌ను పునరుద్ధరించాలి

మణుగూరుటౌన్: అధికారుల నిర్లక్ష్యం వల్ల మున్సిపాలిటీ ప్రధాన రోడ్డు అంధకారంలో మగ్గుతోందని రేణుక అక్షర మహిళా మండలి బాధ్యులు అన్నారు. సోమవారం వారు మాట్లాడుతూ.. మణుగూరులో సెంట్రల్ లైటింగ్ లేక ప్రజలు భయాందోళనకు గురవుతున్నారని తెలిపారు. కార్యక్రమలో పూనెం సరోజ, షబానా, కోరి శ్యామల, సౌజన్య, రేణుక, రమణ తదితరులు పాల్గొన్నారు.

ఆ మలుపు ప్రమాదకరం..

- మద్దుకూరు మలుపులో బోల్తాపడుతున్న వాహనాలు
- ఏడాదిలో వందల కొద్ది ప్రమాదాలు
- వారం రోజుల్లో నాలుగు యాక్సిడెంట్లు
- రోడ్డు నిర్మాణంలోనే సాంకేతిక లోపముందంటున్న పలువురు
- పాఠశాల విద్యార్థులకు పొంచి ఉన్న ముప్పు..


పాఠశాల పక్కన బోల్తా పడిన లారీని పరిశీలిస్తున్న తహసీల్దార్ సంధ్యారాణి (ఫైల్)

చండ్రుగొండ: అది జాతీయ రహదారి.. దాదాపు ఐదేళ్ల క్రితం నిర్మించిన ఈ మార్గంలో నాలుగు గ్రామాల్లో ఉన్న మలుపుల వద్ద వారంలో ఒకసారైనా ప్రమాదం జరుగుతోంది. ఫలితంగా కొందరి ప్రాణాలు గాల్లో కలిసి పోతున్నాయి. క్షతగాత్రులైన వారు వికలాంగులుగా మిగిలిపోతున్నారు. కొన్నేళ్లుగా ఇలా జరుగుతున్నా పట్టించుకునే అధికారి, ప్రజాప్రతినిధే లేకుండా పోయాడు. ఇది జాతీయ రహదారి కావడంతో రాష్ట్రంలోని అధికారులకు ఆజమాయిషీ లేకుండా పోయింది. మండలంలోని మద్దుకూరు గ్రామంలో మూలమలుపు ప్రమాదకరంగా పరిణమించింది. నిర్మాణ క్రమంలోనే రాజకీయ ఒత్తిళ్ల నేపథ్యంలో మలుపును నిబంధనలకు విరుద్ధంగా నిర్మించారనే ఆరోపణలు వచ్చాయి. సాంకేతిక లోపాలతోనే ఈ ప్రాంతంలో ప్రమాదాలు జరుగుతున్నాయని మరికొందరు ఆరోపిస్తున్నారు. మలుపు వద్దనే ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల ఉండటం గమనార్హం. అనేకసార్లు బోల్తా పడిన కర్ర, బొగ్గు లారీలు పాఠశాల గదుల్లోకి దూసుకుపోవడం, ప్రహరీ ధ్వంసం అవడం లాంటి ఘటనలు అనేకం ఉన్నాయి. రెండు రోజుల క్రితం కర్రలారీ బోల్తా పడి పాఠశాల గదిలోకి దూసుకెళ్లింది. అదే సమయంలో విద్యార్థులు ప్రతిజ్ఞ కార్యక్రమంలో పాఠశాల వెనుక భాగంలో ఉండటంతో ప్రమాదం తప్పినట్లయింది. ఈ నెల 14వ తేదీ నుంచి 20 వరకు నాలుగు ప్రమాదాలు జరిగాయి అంటే ఇక్కడున్న పరిస్థితి అవగతమవుతోంది. జాతీయ రహదారిపై అయ్యన్నపాలెం, తిప్పనపల్లి, చండ్రుగొండ మలుపుల వద్ద తరుచూ జరుగుతున్న ప్రమాదాల్లో అనేక మంది ప్రయాణికులు ప్రాణాలు కోల్పోయారు. మరికొందరు వికలాంగులుగా మారారు. ఇప్పటికైనా హైవే అధికారులు స్పందించి సత్వర చర్యలు చేపట్టాలని మండలవాసులు కోరుతున్నారు.

పాఠశాల నిర్వహణ భయంగా ఉంది



పాఠశాల నిర్వహణ భయంగా ఉంది. ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని నిత్యం భయంభయంగా గడుపుతున్నాం. 6 నుంచి 10వ తరగతి వరకు ఉన్న పాఠశాలలో 90 మంది విద్యార్థులు ఉన్నారు. ప్రహరీకి ఉన్న గేటును మలుపు వద్ద నుంచి మార్చేశాం.

–కె.భవాని, ప్రాథమికోన్నత పాఠశాల హెచ్ఎం, మద్దుకూరు

కోర్టును ఆశ్రయిస్తాం..



ఏళ్ల తరబడి మలుపు వద్ద జరుగుతున్న ప్రమాదాలతో ఆందోళన నెలకొంది. అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ప్రయోజనం లేదు. పూర్తి నివేదికతో హైకోర్టును ఆశ్రయించబోతున్నాం. ఇప్పటికే చాలా ప్రమాదాలు జరిగి, పలువురు మరణించారు.

–నల్లమోతు రఘుపతిరావు, బీజేపీ మండల అధ్యక్షుడు

సత్వరమే చర్యలు తీసుకోవాలి..



ప్రమాదాలు జరగకుండా ప్రభుత్వం సత్వరమే చర్యలు తీసుకోవాలి. గ్రామంలోని మలుపు వద్ద జరుగుతున్న ప్రమాదాలతో అనేక మంది మరణించారు. ఆ పక్కనే పాఠశాల ఉండటంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు భయంభయంగా గడుపుతున్నారు.

–నల్లమోతు రమణ, కాంగ్రెస్ నాయకుడు

అధికారుల నిర్లక్ష్యంతోనే..



రోడ్డు నిర్మాణ సమయంలోనే అధికారులు నిర్లక్ష్యం వహించారు. హైవే అధికారుల తప్పుడు నిర్ణయంతోనే ప్రయాణికులకు శాపంగా పరిణమించింది. మలుపు వద్ద రోడ్డు ఇరుకుగా ఉండటంతోనే వాహనాలు బోల్తా పడుతున్నాయి.

–నల్లమోతు వెంకటనారాయణ, బీఆర్ఎస్ నాయకుడు

నానో యూరియాతో ఉపయోగం


రైతులకు వివరిస్తున్న ఏడీఏ తాతారావు

కరకగూడెం: నానో యూరియా వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పును తీసుకొచ్చే అవకాశం ఉందని ఏడీఏ తాతారావు పేర్కొన్నారు. సోమవారం పీఏసీఎస్ సెల్ పాయింట్ వద్ద రైతులకు నానో యూరియా ప్రయోజనాలు వివరించారు. సంప్రదాయ యూరియాకు ప్రత్యామ్నాయంగా మరింత సమర్థవంతంగా పంటలకు పోషకాలను అందించడానికి నానో యూరియా రూపొందించారని, నానో కణాలు మొక్కలకు వేగంగా పోషకాలను అందించడం వల్ల పంట దిగుబడి 8% నుంచి 20% వరకు పెరుగుతుందని చెప్పారు. సంప్రదాయ యూరియా భూమిలోకి ఇంకడం, గాలిలో కలవడంతో చాలా వరకు వృథా అవుతుందని, నానో యూరియాను ఆకులపై పిచికారీ చేయడం వల్ల ఈ నష్టం తగ్గుతుందని తెలిపారు. అనంతరం పలు ఫర్టిలైజర్ దుకాణాలను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో ఏఈఓ అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు సాగునీరు అందించాలి


ప్రాజెక్టును పరిశీలిస్తున్న సీపీఎం నాయకులు

ములకలపల్లి: మూక మామిడి ప్రాజెక్ట్ ఆయకట్టు రైతులకు సరిపడా సాగునీరు అందించేలా సత్వరమే చర్యలు చేపట్టాలని సీపీఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని మూక మామిడి ప్రాజెక్టును సీపీఎం నాయకుల బృందం సందర్శించింది. ప్రాజెక్టు సంబంధిత సమస్యలను స్థానికంగా ఉన్న ఆయకట్టు రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సుదర్శన్ మాట్లాడుతూ.. ఈ ప్రాజెక్టుపై ఆధారపడి మొత్తం 3,360 ఎకరాలు సాగు అవుతుండగా.. మధ్యలోనే నీరు లభించడం లేదన్నారు. ప్రాజెక్టులో పూడికలను తీసి, తూములకు మరమ్మతులు చేయాలని డిమాండ్ చేశారు. సీతారామ ప్రాజెక్టు పాత డిజైన్ ప్రకారం మూక మామిడి ప్రాజెక్టుకు, సీతారామ కాల్వను అనుసంధానం చేయాలని డిమాండ్ చేశారు. గత బీఆర్ఎస్ హయాంలో ప్రాజెక్టు మరమ్మతుల నిమిత్తం రూ.9 కోట్ల నిధులు మంజూరు కాగా పాలకుల నిర్లక్ష్యం కారణంగా నిధులు కాంట్రాక్టర్ల పాలయ్యాయని విమర్శించారు. కార్యక్రమంలో నాయకులు మచ్చా వెంకటేశ్వర్లు, అన్నవరపు కనకయ్య, కొక్కెరపాటి పుల్లయ్య, అన్నవరపు సత్యనారాయణ, నిమ్మల మధు, మంచాల సారయ్య తదితరులు పాల్గొన్నారు.

మైదానంలో మట్టి తొలగింపు

సాక్షి ఎఫెక్ట్..


మట్టి తొలగించి చదును చేస్తున్న దృశ్యం

మణుగూరుటౌన్: మణుగూరు ఓసీ పర్యావరణ అనుమతుల నేపథ్యంలో మున్సిపాలిటీలోని నేతాజీ సుభాష్‌చంద్రబోస్ మైదానంలో అధికారులు మట్టి కుప్పలు అలానే వదిలేశారు. క్రీడాకారులు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో 'సాక్షి'లో 'మైదానంలో మట్టికుప్పలు' శీర్షికన కథనం ప్రచురితమైంది. స్పందించిన సింగరేణి అధికారులు సోమవారం మణుగూరు ఓసీ నుంచి మిషన్‌ను తెప్పించి మైదానంలో మట్టి కుప్పలు తొలగించారు. మైదానాన్ని చదును చేసి అందుబాటులోకి తెచ్చారు. దీంతో క్రీడారులు అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

అక్షరాస్యులుగా తీర్చిదిద్దడమే లక్ష్యం


మాట్లాడుతున్న ఎంపీడీఓ శ్రీనివాసరావు


అవగాహన కల్పిస్తున్న అధికారులు

మణుగూరురూరల్: నిరక్షరాస్యులందరినీ అక్షరాస్యులుగా తీర్చిదిద్దడమే ఉల్లాస్ లక్ష్యమని మణుగూరు ఎంఈఓ స్వర్ణజ్యోతి, ఎంపీడీఓ టి.శ్రీనివాసరావు అన్నారు. సోమవారం మండల విద్యావనరుల కార్యాలయంలో నవభారత్ సాక్షరత(ఉల్లాస్) కార్యక్రమంలో భాగంగా వయోజన విద్యాశాఖ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు మండలస్థాయి శిక్షణ నిర్వహించారు. దేశంలోని నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా మార్చేందుకు కేంద్ర ప్రభుత్వం నవభారత్ సాక్షరతా (ఉల్లాస్) పథకానికి ప్రతిష్టాత్మకంగా శ్రీకారం చుట్టిందన్నారు. సర్కార్ బడులు అందుబాటులో లేక, ఇతర కారణాలతో విద్యకు దూరంగా ఉన్న 15 ఏళ్ల వయస్సు, అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్నవారిని అక్షరాస్యులుగా చేయడం, విద్య విలువను తెలియజేయడం, జీవిత నైపుణ్యాలను నేర్పించడం పథకం లక్ష్యమని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీఓ వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దుమ్ముగూడెంలో..

దుమ్ముగూడెం: మండలంలోని నర్సాపురం హైస్కూల్‌లో సోమవారం ఉల్లాస్ కార్యక్రమంపై మండలస్థాయి శిక్షణ నిర్వహించారు. 37 జీపీల నుంచి ఎంపిక చేసిన 37 మంది వీఓలకు శిక్షణ ఇవ్వగా.. ఎంఈఓ సున్నం సమ్మయ్య, ఎంపీడీఓ వివేక్‌రామ్ మాట్లాడారు. కార్యక్రమంలో హెచ్ఎం బెక్కంటి శ్రీనివాస్, ఏపీఓ జగదీశ్, సీఆర్పీలు మోహన్‌కుమార్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రేరణాత్మక శిక్షణ


మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆదినారాయణ

దమ్మపేట: మండలంలోని దమ్మపేట గిరిజన గురుకులం, గండుగులపల్లి ఏకలవ్య పాఠశాలలో ఇన్‌స్పైర్, ఇగ్నైట్ సంస్థల ఆధ్వర్యంలో.. కె.లక్ష్మారెడ్డి ఆర్థిక సౌజన్యం, స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ సహకారంతో విద్యార్థులకు ప్రేరణాత్మక శిక్షణ కార్యక్రమంను సోమవారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే జారేతో పాటుగా ఉపన్యాసకులు శ్రీరామ్, సుధాకర్, రంజిత్, శ్రావణ్.. భావోద్వేగాలను నియంత్రించుకుని, సానుకూల ఆలోచనలతో ఉన్నత శిఖరాలను అధిరోహించే విధానాల గూర్చి వివరించారు. హెచ్ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'పొలంబాట'తో మెరుగైన సేవలు


అవగాహన కల్పిస్తున్న డీఈ నందయ్య


దమ్మపేట: అవగాహన కల్పిస్తున్న అధికారులు

అశ్వారావుపేటరూరల్: విద్యుత్‌శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన పొలంబాట కార్యక్రమం ద్వారా రైతులకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యమని పాల్వంచ ట్రాన్స్‌కో డీఈ నందయ్య తెలిపారు. సోమవారం అశ్వారావుపేటతోపాటు పలు ప్రాంతాల్లో వ్యవసాయ క్షేత్రాలను సందర్శించి అవగాహన కల్పించారు. విద్యుత్ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామన్నారు. డీఈ టెక్నికల్ కృష్ణయ్య, ఏఈఈ రవి, రాంకుమార్, అశోక్‌కుమార్, గోపాల్ పాల్గొన్నారు.

దమ్మపేట: మండలంలోని ముష్టిబండ గ్రామంలో విద్యుత్‌శాఖ ఆధ్వర్యంలో పొలంబాట కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. డీఈటీ శ్రీనివాసరావు మాట్లాడుతూ.. విద్యుత్ సంబంధిత సమస్యలను అధికారులకు తెలియజేస్తే సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తామని పేర్కొన్నారు. ఏడీఈ వెంకటరత్నం, సాయికిరణ్, వెంకటేశ్వర్లు వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

నిందితులను కఠినంగా శిక్షించాలి

భద్రాచలంటౌన్: ఆదివాసీ గొత్తికోయ యువతిపై అత్యాచారానికి పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ జిల్లా జాయింట్ సెక్రెటరీ సోందె మల్లుదొర అన్నారు. పట్టణంలోని రాజుపేటకాలనీలో సోమవారం నిర్వహించిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆదివాసీ గొత్తికోయ యువతికి మత్తుమందు ఇచ్చి, పాశవికంగా లైంగిక దాడి చేసిన దుండగులను ఎన్‌కౌంటర్ చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో డివిజన్ నాయకులు తిరుపతిరావు, కొర్స రామచంద్రయ్య, కోరం మురళి, శ్యామల గోవిందు పాల్గొన్నారు.

'సమస్యలను వదిలేసిన ప్రభుత్వం'


చండ్రుగొండ: వినతిపత్రం ఇస్తున్న నాయకులు


భద్రాచలంటౌన్: నిరసన తెలుపుతున్న నాయకులు


ములకలపల్లి: వినతిపత్రం ఇస్తున్న నాయకులు

చండ్రుగొండ: ప్రజా సమస్యలను కాంగ్రెస్ ప్రభుత్వం గాలికి వదిలేసిందని, ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించిందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్‌రెడ్డి విమర్శించారు. మండలంలో సోమవారం ఆయన పార్టీ శ్రేణులతో కలిసి పర్యటించారు. అనంతరం పలు సమస్యలతో కూడిన వినతిపత్రాలను తహసీల్దార్ సంధ్యారాణి, ఎంపీడీఓ బయ్యారపు అశోక్‌కు అందించారు. కార్యక్రమంలో నల్లమోతు రఘుపతిరావు పాల్గొన్నారు.

భద్రాచలంలో..

భద్రాచలంటౌన్: పట్టణంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని బీజేపీ ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపి, తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కుంజా ధర్మా మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం పట్టణంలోని పేదలకు 7 వేల ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశామని చెప్పుకుంటున్నా కనీసం 300 కూడా నిర్మించలేకపోయిందని విమర్శించారు. కార్యక్రమంలో ముత్యాల శ్రీనివాస్, వెంకన్న, ఉపేందర్, రాంమోహన్‌రావు, సుబ్బారావు, వెంకన్న, వెంకటేశ్వర్లు, చంద్రశేఖర్, శ్రీనివాస్, పాండురంగాచారి, నిఖిల్, సాయి లక్ష్మణ్, హరీశ్, గిరీశ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ములకలపల్లిలో..

ములకలపల్లి: గత అసెంబ్లీ ఎన్నికల్లో మోసపూరిత హామీలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని బీజేపీ జిల్లా నాయకులు ఎడ్లపల్లి శ్రీనివాస్ విమర్శించారు. సోమవారం ములకలపల్లిలో ప్రజా సమస్యలపై బీజేపీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో గుగులోతు శంకర్‌నాయక్, అనుముల శ్రీనివాస్, పూనెం నవీన్, మణికంఠసాయి, మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

యూరియా అందించాల్సిందే..


అశ్వాపురం: రైతు వేదిక ఎదుట బైఠాయించి ధర్నా చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు


అశ్వారావుపేటరూరల్: రైతువేదిక ఎదుట బైఠాయించిన బీఆర్ఎస్ నాయకులు


గుండాల: వ్యవసాయశాఖ అధికారికి వినతిపత్రం అందజేస్తున్న నాయకులు


చర్ల: రైతు వేదిక వద్ద ధర్నా నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

రైతులకు షరతులు లేకుండా యూరియా సరఫరా చేయాల్సిందేనని బీఆర్ఎస్ నాయకులు స్పష్టం చేశారు. ప్రస్తుత సమయంలో పంటలకు యూరియా ఎంతో అవసరం అని, రైతులు యూరియా కోసం నానా అవస్థలు పడుతున్నారని, పలుచోట్ల పంటలు దెబ్బతినే అవకాశం ఉందని పేర్కొన్నారు. సోమవారం రైతులతో కలిసి బీఆర్ఎస్ నాయకులు పలు రూపాల్లో నిరసన వ్యక్తం చేశారు. వ్యవసాయశాఖ అధికారులకు వినతిపత్రాలు సమర్పించారు. అనంతరం మాట్లాడుతూ.. రైతులకు యూరియాను సకాలంలో అందించాలని డిమాండ్ చేశారు.

కరకగూడెం: మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో రావుల సోమయ్య, రేగా కాళిక, కొమరం రాంబాబు, గుడ్ల రంజిత్ కుమార్, ఊకె రామానాథం, పాయం నర్సింహారావు, కొమరం విశ్వనాథం, పోలెబోయిన నరసింహారావు, రావుల కనకయ్య, చిరంజీవి, నాగేశ్, సత్యనారాయణ, పోలెబోయిన కృష్ణారావు, సిద్ది సునీల్ పాల్గొన్నారు.

దమ్మపేట: ఏఓ కార్యాలయం ఎదుట నిర్వహించిన కార్యక్రమంలో దొడ్డా రమేశ్, సోయం వీరభద్రం, రావుల శ్రీను, అంకత మహేశ్వరరావు, పాశం ప్రసాద్, యేసు, యార్లగడ్డ శ్రీను, వీరయ్య పాల్గొన్నారు.

అశ్వారావుపేటరూరల్: రైతు వేదిక వద్ద నిర్వహించిన కార్యక్రమంలో మందపాటి మోహన్‌రెడ్డి, సత్యవరపు సంపూర్ణ, జల్లిపల్లి శ్రీరామ్మూర్తి, నారం రాజశేఖర్, కరుటూరి వెంకటేశ్వరరావు, చిట్టూరి ఫణీంద్ర, వగ్గెల పూజ, సంగీతం వీర్రాజు, మోటూరి మోహన్, రఘురాం, శ్రీరామ్మూర్తి పాల్గొన్నారు.

దుమ్ముగూడెం: నర్సాపురం రైతు వేదిక వద్ద నిర్వహించిన కార్యక్రమంలో కణితి రాముడు, కాల్వ పూర్ణయ్య, కొత్త మల్లేశ్వరరావు, కణితి లక్ష్మణుడు, తునికి కామేశ్వరరావు, తంతరపల్లి వెంకటేశ్వరావు, సోయం నర్సింహారావు, వాగే కృష్ణ, బోడ లింగయ్య, పూసం రాజేశ్, సోయం కృష్ణమూర్తి, తుర్రం లక్ష్మయ్య, గోనే రాము తదితరులు పాల్గొన్నారు.

మణుగూరురూరల్: ఏఓ కార్యాలయం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో కుర్రి నాగేశ్వరరావు, కుంట లక్ష్మణ్, ముద్దంగుల కృష్ణ, తాళ్లపల్లి యాదగిరిగౌడ్, అక్కి నర్సింహారావు, వేర్పు సురేశ్, ఆవుల నర్సింహారావు, దర్శినాల శ్రీనివాస్, మేకల రవి, జావిద్ పాషా, రామకోటి, సకిని బాబూరావు, వేముల లక్ష్మయ్య, రమాదేవి, బొగ్గం రజిత, పద్మ, స్వరూప, సృజన్, రంజిత్ పాల్గొన్నారు.

పినపాక: ఏఓ కార్యాలయం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో పగడాల సతీశ్‌రెడ్డి పాల్గొన్నారు.

గుండాల: నిరసన కార్యక్రమాల్లో తెల్లం భాస్కర్, బాబా, సయ్యద్ అజ్జు, నిట్ట రాములు, టి.రాము, గడ్డం వీరన్న, జాడి ప్రభాకర్, పొంబోయిన సుధాకర్, నాగన్న, గంగాధరి ప్రమోద్, ఆదాం, పాయం నరసింహారావు, గొగ్గల రామయ్య, సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

అశ్వాపురం: కోడి అమరేందర్ ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలో వ్యవసాయ శాఖ కార్యాలయం, రైతువేదిక ఎదుట ధర్నా చేపట్టారు.

బూర్గంపాడు: రైతువేదిక వద్ద నిర్వహించిన కార్యక్రమంలో గోపిరెడ్డి రమణారెడ్డి, పాడియం నరేందర్, సానికొమ్ము శంకర్‌రెడ్డి, కొనకంచి శ్రీనివాస్. ఖగేందర్‌రెడ్డి, చేతుల పెదవీర్రాజు, భూక్యా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

చర్ల: రైతువేదిక వద్ద నిర్వహించిన కార్యక్రమంలో దొడ్డి తాతారావు, అజీజ్, తడికల బుల్లబ్బాయి, కాకి అనీల్, కొంబత్తిని రాము, అంబోజి సతీశ్‌కుమార్, కారం కన్నారావు, రట్నాల శ్రీరాంమూర్తి తదితరులు పాల్గొన్నారు.

చండ్రుగొండ /అన్నపురెడ్డిపల్లి: చండ్రుగొండ, అన్నపురెడ్డిపల్లిల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో దారబాబు, కొత్తూరి వెంకటేశ్వరరావు, మెడా మోహన్‌రావు, సూరా వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ములకలపల్లి: రైతు వేదిక వద్ద నిర్వహించిన కార్యక్రమంలో సున్నం నాగమణి, మోరంపూడి అప్పారావు, మట్ల నాగమణి, శనగపాటి సీతారాములు, తాండ్ర రాంబాబు, తుర్రం శ్రీను పాల్గొన్నారు.